డబుల్ బెడ్‌రూం కాలనీలో విషజ్వరాలు

యువకుడు మృతి, చికిత్స పొందుతున్న మరికొంత మంది

సురేశ్ (ఫైల్)

కృష్ణకాలనీ, ఆగస్టు 17 : భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి వేషాలపల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీ ప్రజలు విష జ్వరాలతో విలవిలలాడు తున్నారు. డెంగీ, టైఫాయిడ్, వైరల్ ఫీవర్ వంటి లక్షణాలతో దవాఖానల పాలవుతున్నారు. డబుల్ బెడ్ రూమ్ రావడమేమో గానీ విష వ్యాధుల బారీన పడుతున్నామని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చుట్టూ పొలాలు, పత్తి, మిర్చి పంటలు ఉండడంతో దోమలు, ఈగలు ఆహార పదార్థాలపై వాలుతున్నాయని చెప్తున్నారు. కాగా, కాలనీకి చెందిన ఆవుల రాకేశ్ (25) విష జ్వరంతో హనుమకొండలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శని వారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రాకేశ్‌కు నాలుగు రోజుల క్రితం తీవ్ర జ్వరం రావడంతో జిల్లా కేంద్రంలోని 100 పడకల దవాఖానకు వెళ్లగా అక్కడ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం వరంగల్ తీసుకెళ్లాలని సూచించారు. దీంతో వారు హనుమకొండలోని ఓ ఆసుపత్రికి తీసుకపోగా అక్కడ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి, డెంగీగా నిర్ధారించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. జ్వరం తీవ్రతరం కావడంతో ఆసుపత్రిలోనే చికిత్స పొందుతూ మృతి చెందాడని చెప్పారు.

మిర్చి సాగులో సలహాలు పాటించాలి

జిల్లా ఉద్యాన శాఖ అధికారి సంజీవరావు

రైతులకు అవగాహన కల్పిస్తున్న సంజీవరావు

కృష్ణకాలనీ, ఆగస్టు 17 : మిర్చి పంట సాగులో రైతులు అధికారుల సలహాలు, సూచనలు పాటించాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి సంజీవరావు అన్నారు. శని వారం మున్సిపల్ పరిధి వేశాలపల్లిలో పోతల ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకులు వెంకట్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మిర్చి సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సంజీవ రావు హాజరై మాట్లాడారు. మిరుప నారు పెంపకం, మొక్కల సాంద్రత, బార్డర్ పంట మార్పిడి, పంటల సాగు, మల్చింగ్, ఫర్టిఫిగేషన్, సస్యరక్షణ చర్యలు, కోత, ఆర బెట్టడం, మార్కెట్లో విక్రయించడం వంటి వాటిపై వివరించారు. కార్యక్రమంలో కాకతీయ రైతు ఉత్పత్తిదారుల సంస్థ జిల్లా అధ్యక్షుడు వేశాల సాంబయ్య, రవీందర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

పిల్లలను సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచాలి

మాట్లాడుతున్న సాంబయ్య

వెంకటాపూర్, ఆగస్టు 17: పిల్లలను సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచాలని ఎస్ఎస్ఏ జిల్లా కో ఆర్డినేటర్ సాంబయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో హెచ్ఎంలు రాధిక, రవీందర్ ఆధ్వర్యంలో పేరెంట్స్ మీటింగ్‌కు ముఖ్య అతిథిగా ఎస్ఎస్ఏ జిల్లా కో ఆర్డినేటర్ సాంబయ్య హాజరై మాట్లాడుతూ పేరెంట్స్ మీటింగ్‌కు తల్లిదండ్రులు తప్పకుండా హాజరై తమ పిల్లల చదువు, క్రమశిక్షణ, విద్యా విధానం ఎలా ఉందో తెలుసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఏపీసీ చైర్మన్ రాధి, ఉపాధ్యాయులు జనగాం బాబురావు, అంబేద్కర్, కిరణ్‌కుమార్, పేరోజ్, సంధ్యారాణి, రమేశ్, రాజయ్య, లావణ్య, స్వప్న, ప్రవంతి, సిఆర్పీ కుమార్ పాడ్య పాల్గొన్నారు.

రామప్పను సందర్శించిన ఈజిప్టు దేశస్తులు

రామప్ప ఆలయంలో ఈజిప్టు దేశస్తులు

వెంకటాపూర్, ఆగస్టు 17: మండలంలోని రామప్ప ఆలయాన్ని శనివారం ఈజిప్టు దేశస్తులు సందర్శించారు. ముందుగా వారికి ఆలయ అర్చకులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రామప్ప కార్వింగ్స్ మార్వలెస్‌గా ఉన్నాయన్నారు. వారి వెంట ఎంసీహెచ్ ఆర్‌డీ అధికారులు శ్రీనివాస్, రవి, ఎస్సై సతీశ్, పోలీస్, టూరిజం, దేవాదాయ, పురావస్తు శాఖల సిబ్బంది ఉన్నారు. రామప్ప ఆలయం పర్యాటకులతో సందడి మారింది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-318996

WANTED

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325790-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

FOR SALE

★ Shop in Auto Nagar 45 Lakhs (Rs. 9000/- Getting Rent), House in Kasibugga 45 Lakhs (Rs. 6,200/- Getting Rent). Cont: 9492199961.
NTW-314865

★ 3 Floor building for sale. With clear title on Karimnagar Highway, 3500 Sft. Built-in Area 202 Sq.fts, Bheemaram, Hanamkonda. Cont. Cell: 9989928919
NTW-17198

SSC MEMO MISSING

★ I am Chinthakula Akshayraj. I lost my 10th SSC Memo in house shifting near KNL Reddy Colony to Vijaypal Colony. 10th SSC Roll No: 2212102884 R/o 2-7-1388 Vijaypal Colony Road No. 3, subedari, Hanamkonda. If anyone know's please contact Cell: 7815894389.
NTW-000

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

బురద మయంగా పెద్దంపల్లి – వెలిశాల రోడ్డు

పాఠశాల భవనంలో కొనసాగుతున్న గ్రామ పంచాయతీ కార్యాలయం, అంగన్‌వాడీ కేంద్రం

బడి లేదు.. బాట లేదు..

అవస్థలు పడుతున్న విద్యార్థులు, ప్రజలు

టేకుమట్ల, ఆగస్టు 17 : చదువుకుందామంటే బడిలేదు.. సరే పక్క ఊరికైనా వెళ్దామంటే బాట సరిగా లేదు. ఇదీ మండలంలోని పెద్దంపల్లి గ్రామస్తుల పరిస్థితి. వివరాలిలా ఉన్నాయి.. వెలిశాల గ్రామం నుంచి విడిపోయి నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడిన పెద్దంపల్లి ప్రాథమిక పాఠశాల మూతపడింది. ఈ భవనంలో ఒకవైపు పంచాయతీ కార్యాలయం, మరోవైపు అంగన్‌వాడీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ఇక్కడి విద్యార్థులు చదువుకోవాలంటే సుమారు రెండు కిలోమీటర్ల దూరంలోని వెలిశాల పాఠశాలకు వెళ్లాల్సి ఉంది.అయితే రోడ్డు బురదమయం కావడంతో చిన్న పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా పోస్టాఫీస్ కూడా వెలిశాలలో ఉండడంతో పింఛన్ కోసం వృద్ధులు, దివ్యాంగులు, కరువు పని డబ్బుల కోసం కూలీలు, ప్రభుత్వ దవాఖానకు వెళ్లేందుకు గర్భిణులు, బాలింతలు, గ్రామస్తులు ఆ గ్రామానికే వెళ్లాలి. బురద రోడ్డుతో అవస్థలు పడలేక పంగిడిపల్లి మీదుగా సుమారు మూడు కిలోమీటర్లు తిరిగి వెలిశాలకు వెళ్లాల్సి వస్తున్నదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే 2019లో అప్పటి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి రూ. 2.70 కోట్లతో వెలిశాల, పెద్దంపల్లి మీదుగా రాఘవపూర్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. కానీ, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు చేపట్టలేదు. ఇప్పటికైనా పనులు చేపట్టి రవాణా కష్టాలు తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అప్పుల బాధతో ఒకరి ఆత్మహత్య

మల్హార్, ఆగస్టు 17 : మండలంలోని పాతరుద్రారం గ్రామానికి చెందిన నగరపు రాజేందర్(42) అప్పుల బాధ తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు కొయ్యూరు ఎస్సై నరేశ్ తెలిపారు. రాజేందర్ కొడుకుకు కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయాలు కాగా చికిత్స నిమిత్తం అప్పులు చేశాడు. అవి ఎలా తీర్చాలో తెలియక మనోవేదనకు గురయ్యేవాడని, ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి పురుగుల మందు తాగగా కుటుంబ సభ్యులు వరంగల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

మత్తుకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దు

ములుగు డీఎస్పీ రవీందర్

పోస్టర్ ఆవిష్కరణలో డీఎస్పీ రవీందర్, విద్యార్థులు

గోవిందరావుపేట, ఆగస్టు17 : యువత మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని ములుగు డీఎస్పీ రవీందర్ అన్నారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం మండల స్థాయి వాలీబాల్ క్రీడలను పస్రా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించగా డీఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యువతను చైతన్యవంతులను చేసేందుకు ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు క్రీడలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తల్లిదండ్రులపై ఆధారపడకుండా స్వశక్తితో జీవనోపాధి పొంది సన్మార్గంలో పయణించాలన్నారు. వాలీబాల్ క్రీడల్లో 14జట్లు పాల్గొనగా ప్రథమ స్థానంలో రంగాపూర్ జట్టు నిలిచి రూ.5,016 తో పాటు ఫీల్డ్, ద్వితీయ బహుమతి చల్వాయి జట్టు గెలుపొందగా రూ.3016 షీల్డ్, మూడో బహుమతి మొద్దుల గూడెం జట్టు గెలుపొందగా రూ.2016, షీల్డ్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఎస్సై కమలాకర్, రెడ్‌క్రాస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొత్తపల్లి ప్రసాద్‌రావు, పీడీలు సురేందర్, ఆదినారాయణ పాల్గొన్నారు.

కొంగాలలో ఇంటింటా సర్వే

- గ్రామస్తుల నుంచి రక్త నమూనాల సేకరణ
- మృతురాలి కుటుంబ సభ్యులతో మాట్లాడిన డీఎంహెచ్‌వో అప్పయ్య

గ్రామస్తులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో అప్పయ్య

వాజేడు, ఆగస్టు 17 : మండలంలోని కొంగాల గ్రామంలో వైద్య బృందం ఇంటింటా జ్వర సర్వే చేసింది. గ్రామానికి చెందిన గర్భిణి మొడెం లక్ష్మి జ్వరంతో మృతిచెందిన విషయం తెలిసిందే.. దీనికి స్పందించిన డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య వైద్య బృందంతో కలిసి శనివారం గ్రామాన్ని సందర్శించారు. లక్ష్మి కుటుంబ సభ్యులు, భర్త ప్రసాద్, గ్రామస్తులతో మాట్లాడారు. వైద్య బృందంతో కలిసి ఇంటిటికీ వెళ్లి నీటి నిల్వలను స్వయంగా పరిశీలించి పారబోశారు. విద్యార్థులకు పరిసరాల శుభ్రతపై అవగాహన కలించారు. దోమ లార్వా నియంత్రణకు 30 ఇండ్లలో మంతులు పిచికారీ చేయించారు. గ్రామంలోని 20 మంది నుంచి రక్త నమూనాలు సేకరించారు. పరీక్షల కోసం శాంపిల్స్‌ను జిల్లా కేంద్రంలోని తెలంగాణ డయాగ్నస్టిక్స్ సెంటర్‌కు పంపించారు. జ్వరం వస్తే వెంటనే ప్రభుత్వ దవాఖానకు వెళ్లాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో వైద్యులు మధుకర్, యోహిత, ఐసీఎంవో దుర్గారావు, సబ్ యూనిట్ అధికారి నర్సింహారావు, హెల్త్ సూపర్ వైజర్ కోటిరెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ రజనీకాంత్, లకన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గౌడ సంఘం ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ

ములుగురూరల్, ఆగస్టు 17: సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను పురస్కరించు కొని ములుగు ప్రభుత్వ దవాఖానలో గౌడ సంఘం నాయకులు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భం గా గీత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి రవిగౌడ్ మాట్లాడుతూ అమరులైన గౌడన్నల జ్ఞాపకార్థం పండ్ల పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు రాజేందర్ గౌడ్, నాయకులు కుమార్, అశోక్, మల్లేశ్, సారయ్య, రవీందర్, దవాఖాన సూపరింటెండెంట్ జగదీశ్వర్ ఉన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఎంపీడీవోకు వినతి

గోవిందరావుపేట, ఆగస్టు 17: మండంలోని అన్ని గ్రామాల్లో జరిగిన ఉపా ధి హామీ పనులకు సంబంధించిన బిల్లులను వెంటనే చెల్లించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో జవహర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి రాజేశ్ మాట్లాడుతూ మూడు నెలలు గడిచినా ప్రభుత్వం ఇప్పటి వరకు డబ్బులు చెల్లించక పోవడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికే కేంద్రం నుంచి నిధులు తక్కువగా వస్తున్నాయని ఆయన తెలుపుతూ వచ్చిన నిధుల నుంచి అయిన పనికి తగ్గ వేతనాలు సకాలంలో చెల్లించకపోవడం ప్రభుత్వ డొల్లతనానికి నిదర్శనమన్నారు. పనిచేసి మూడు నెలలు గడుస్తున్నా కనీస స్పందన లేకపోవడం హాస్యాస్పదమని తెలిపారు. డబ్బలను చెల్లించని పక్షంలో ఆందోళన చేస్తామన్నారు. యువకులు శ్రావణ్, నవీన్, వంశీ పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌లో అంతరాయం

ములుగురూరల్, ఆగస్టు17: 33కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతుల దృష్ట్యా ఆదివారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ సాయికృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

అర్హులకే కాటమయ్య కిట్లు ఇవ్వాలి

ములుగురూరల్, ఆగస్టు 17 : ప్రభుత్వం గౌడన్నలకు అందిస్తున్న కాటమయ్య కిట్లను రాజకీయ ప్రమేయాలు లేకుండా అర్హులకే అందజేయాలని గౌడ సంఘం జేఏసీ నాయకుడు ముంజాల భిక్షపతిగౌడ్ కోరారు. శనివారం బీసీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఎక్సైజ్ సీఐ సుధీర్‌కుమార్ ఆధ్వర్యంలో కాటమయ్య కిట్ల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. నేడు నిర్వహించనున్న సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలకు మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా వస్తున్నారని, గౌడ కులస్తులు పార్టీలకు అతీతంగా తరలిరావాలన్నారు.

ఎంపీవో దృష్టికి గ్రామ సమస్యలు

ములుగురూరల్, ఆగస్టు 17 : మండలంలోని పందికుంటలో నెలకొన్న సమస్యలను కేవీపీఎస్ నాయకులు శనివారం గ్రామానికి వచ్చిన ఎంపీవో రహిమొద్దీన్‌కు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుధ్య పనులను సరిగా నిర్వహించడం లేదని, దీంతో సీజనల్ వ్యాధుల సమస్య తలెత్తుతుందన్నారు. దోమల మందు పిచికారీ చేయించడంతో పాటు గడ్డి మందును స్ప్రే చేయించాలని, వీధి దీపాలను ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన ఎంపీవో సమస్యలను పరిష్కరిస్తామని వివరించారు.

దరఖాస్తుల ఆహ్వానం

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 17 : అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి సునీత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు అక్టోబర్ 13 లోపు www.telanganaepass.cgg.gov.in ఆన్‌లైన్ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

వాజేడు, ఆగస్టు 17 : మండలకేంద్రంలోని జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు శనివారం దుర్గం మల్లయ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకుడు, రిటైర్డు గెజిటెడ్ హెచ్ఎం దుర్గం సూరయ్య ఆధ్వర్యంలో 155 మంది విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఏం సోయం ఆనందరావు మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో ఎంఈవో తేజావత్ వెంకటేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు స్వరూప్‌సింగ్, రాజ్యలక్ష్మి, వెంకటరమణ, కుమార్‌బాబు, శ్రీరంగం పాల్గొన్నారు.

బదిలీలు, ఉద్యోగోన్నతుల్లో ఉపాధ్యాయులకు అన్యాయం

ఏటూరునాగారం, ఆగస్టు 17 : గిరిజన సంక్షేమశాఖ పరిధిలో ఉపాధ్యాయుల బదిలీలు, ఉద్యోగోన్నతులు పారదర్శకంగా నిర్వహించకపోవడంతో ఉపాధ్యాయులకు తీవ్రమైన అన్యాయం జరిగిందని, ఇందుకు బాధ్యుడైన డిప్యూటీ డైరెక్టర్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఐక్య ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు పీ సమ్మయ్య, కార్యదర్శి కొండా చెంచయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు శనివారం విలేకరులతో మాట్లాడుతూ గిరిజన సంక్షేమశాఖ ఉపాధ్యాయుల బదిలీలు, ఉద్యోగోన్నతుల్లో డిప్యూటీ డైరెక్టర్ నిబంధనలు పాటించలేదని ఆరోపించారు. బదిలీల క్రమంలో ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశం నిర్వహించలేదన్నారు. సంఘం నాయకులు సమ్మారావు, వెంకటస్వామి పాల్గొన్నారు.

రైతులను దగా చేస్తున్న ప్రభుత్వం

మహాముత్తారం, ఆగస్టు 17 : రూ.2 లక్షల రుణమాఫీ పేరుతో రేవంత్ ప్రభుత్వం రైతులను దగా చేస్తున్నదని బీఆర్ఎస్ గిరిజన విభాగం మంథని నియోజకవర్గ అధ్యక్షుడు అజ్మీరా ధరమ్‌సింగ్, మండల యూత్ అధ్యక్షుడు జైపాల్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రుణమాఫీ అవుతుందని బ్యాంకుల వద్ద రెన్యూవల్ చేసుకున్న రైతులకు నిరాశే మిగిలిందన్నారు. రైతులు అధిక వడ్డీలకు డబ్బులు తీసుకొని బ్యాంకులో కట్టారని, ఇప్పుడు రుణమాఫీ కాకపోవడంతో నష్టపోయారన్నారు. ప్రభుత్వం స్పందించి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

పెసా గ్రామ సభ రద్దు

ఏటూరునాగారం, ఆగస్టు 17 : స్థానిక పంచాయతీలో శనివారం ఆకులవారి ఘన్‌పూర్ గ్రామ అభివృద్ధిపై నిర్వహించిన పెసా గ్రామసభ రసాభాసగా మారడంతో అధికారులు రద్దు చేసి, వాయిదా వేశారు. ఆకులవారిఘనపూర్ గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలు, ఆర్‌వోఎఫ్ఆర్, గిరి వికాసం తదితర అంశాలపై ఎంపీడీవో, పంచాయతీ ప్రత్యేకాధికారి రాజ్యలక్ష్మీ పెసా గ్రామసభ నిర్వహించారు. సుమారు 50 మంది వరకు గిరిజనులు పాల్గొనగా, పలువురు గిరిజనులు మధ్య వాగ్వాదం నెలకొంది. అధికారులు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ సద్దు మణగకపోవడంతో గ్రామసభను ప్రస్తుతం రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. పెసా జిల్లా కో ఆర్డినేటర్ ప్రభాకర్, పంచాయతీ సెక్రటరీ రమాదేవి, పలువురు గిరిజనులు పాల్గొన్నారు.

కాళేశ్వరంలో శని పూజలు

కాళేశ్వరం, ఆగస్టు 17 : కాళేశ్వర ముక్తీశ్వరాలయంలో శ్రావణ మాసం శనివారం శనిత్రయోదశి సందర్భంగా శనివారం శని పూజలు చేశారు. భక్తులు గోదావరి తీరంలో స్నానాలు చేసీ నదీ మాతకు ప్రత్యేక పూజలు చేసి ఆలయానికి వచ్చి శని పూజలు చేశారు. అనంతరం కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. పార్వతీ అమ్మవారి ఆలయంలో కుంకుమ పూజలు చేశారు. శని పూజలో సుమారు వెయ్యి మంది పాల్గొనగా, వివిధ పూజల ద్వారా ఆలయానికి రూ.4 లక్షల వరకు ఆదాయం వచ్చిందని ఆలయ అధికారులు తెలివారు.

రోడ్డు ప్రమాదంలో బాలుడికి గాయాలు

ములుగురూరల్, ఆగస్టు 17 : రోడ్డు ప్రమాదంలో బాలుడికి గాయాలైన సంఘటన శనివారం జిల్లా కేంద్రం పరిధి ప్రేమ్‌నగర్ శివారులో జరిగింది. వివరాలిలా ఉన్నాయి.. ప్రేమ్‌నగర్‌కు చెందిన సిద్ధు జాతీయ రహదారిపై సైకిల్ తొక్కుతూ రోడ్డు దాటుతుండగా బైక్ ఢీకొట్టింది. అతడికి గాయాలు కాగా కుటుంబ సభ్యులు ములుగు ప్రభుత్వ దవాఖానకు తరలించగా వైద్యులు చికిత్స అందిస్తున్నారు. కాగా, బైక్ నడుపుతున్న యువకుడికి సైతం స్వల్ప గాయాలయ్యాయి.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

జాతీయ రహదారిపై రైతుల నిరసన

ఏటూరునాగారం, ఆగస్టు 17 : ప్రభుత్వం షరతులు లేకుండా ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు.. రూ. 2 లక్షలలోపు పంట రుణాలు మాఫీ చేయాలని కోరుతూ మండలంలోని చిన్నబోయిన పల్లిలో రైతులు శనివారం జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. రైతులు ముందుగా బ్యాంకుకు వెళ్లి పైడబ్బులు చెల్లిస్తే రుణమాఫీ వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారని రైతు సంఘం నా యకుడు వడకాపురం సారయ్య పేర్కొన్నారు. పంట పెట్టుబడి కోసం రైతులు ప్రస్తుతం నానా తంటాలు పడుతుంటే డబ్బులు చెల్లించాలని ఆంక్షలు పెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఎన్నికల ముందు సీఎం ఇచ్చిన హామీ ప్రకా రం.. రుణమాఫీ చేయాలన్నారు. రైతులు సారయ్య, కే యాకూబ్, తాజుద్దీన్, శ్రీనువాస్, మణెమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి

మంగపేట, ఆగస్టు 17: ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టీఎస్ రవి కోరారు. శనివారం ఆయన మండలకేంద్రంలో మాట్లాడుతూ గ్రామాలకు చెందిన విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసీ అధికారులు బస్సు ట్రిప్పులను నడిపించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలన్నారు. అనంతరం కళాశాల నూతన కమిటీని ఎన్నుకున్నారు. రంజిత్, కిరణ్, నిఖిల్ ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

భూపాలపల్లి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

వైద్య సేవలపై ఆరాతీస్తున్న వెంకటేశ్వర్లు

చిట్యాల, ఆగస్టు 17 : సీజనల్ వ్యాధులపై వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఆయన మండలకేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి డాక్టర్లు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగుల ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు. చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి, రేగొండ మండలాల పరిధిలోని పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బందితో ప్రతి నెలా సమావేశం ఏర్పాటు చేసుకోవాలన్నారు. విష జ్వరం బారిన పడుతున్న వారికి పరీక్షలు నిర్వహించాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ హేమ, ఎంపీవో రామకృష్ణ, ఆర్ఐ రాజు, పంచాయతీ కార్యదర్శి రవికుమార్, వైద్యులు శ్రీకాంత్, అఖిల, ప్రశాంతి ఉన్నారు.

కాంగ్రెస్ మండలాధ్యక్షుడిపై కేసు పెట్టాలి

కృష్ణకాలనీ, ఆగస్టు 17 : టేకుమట్ల మండలంలో ఇసుక మాఫియాను నడిపిస్తున్న కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కోటగిరి సతీశ్‌పై కేసునమోదు చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఏడునూతల నిశిధర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. 15న తమ పార్టీ మండల అధ్యక్షుడు దేశెట్టి గోపాల్ వెంపేడు నుంచి ఆరేపల్లికి వస్తుండగా ఇసుక తరస్తున్న ట్రాక్టర్ల వద్దకు వెళ్లి పర్మిషన్ ఉందా అని డ్రైర్లను ప్రశ్నించి ఇంటికి వెళ్లాడన్నారు. అనంతరంట్రాక్టర్ల యాజమాని, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సతీశ్ గోపాల్‌కు ఫోన్ చేసి బెదిరించాడని ఆరోపించారు. ఈ విషయమై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. కాంగ్రెస్ పాలనలో ఇసుక మాఫియా పెట్రేగిపోయిందని, మైనింగ్, పోలీస్ అధికారులు ఏం చేస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు సామల మ ధుసూదన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాదరావు, టేకుమట్ల మండ లాధ్యక్షుడు గోపాల్, ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి పాల్గొన్నారు.

తండ్రిని చంపిన కేసులో ఆరుగురి రిమాండ్

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 17 : భూపాలపల్లి పట్టణంలోని కార్ల్‌మార్క్స్ కాలనీకి చెందిన బొమ్మన అచ్చిరెడ్డిపై దాడి చేసి చంపిన ఘటనలో ఆరుగురిని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు సీఐ నరేశ్‌కుమార్ శనివారం తెలిపారు. కాలనీకి చెందిన బొమ్మన లచ్చిరెడ్డిని ఈ నెల 12న కూతురు మహేశ్వరి, అల్లుడు లక్ష్మారెడ్డి చితకబాది గాయపరిచారు. ఈ మేరకు బాధితుడు ఇ